పెద్ద కథ ప్రారంభం!

# మలుపు

ఓటూరి సావిత్రి

స్ప్రింగ్‌డోర్ తెరుచుకుని లోపలికి అడుగు పెట్టిన ఉదయ నిశ్చేష్టురాల్లా నిలబడిపోయింది...

"యస్ ... రాసుకోండి." తల ఎత్తకుండానే హడావుడిగా చెప్పుకుపోతున్నాడు జయరాం ...

ఆమె కళ్ళలో నీళ్ళు గిర్రున తిరుగుతున్నాయి. కింది పెదవిని పైపంటితో నొక్కిపట్టి ఉద్వేగాన్నణుచుకుంటోందామె యాంత్రికంగా ఆమె చేతి వేళ్ళు అతను చెపుతున్న మేటర్‌ను రాసుకుపోతున్నాయి

చెప్పటం పూర్తిచేసి తల ఎత్తిన జయరాం అదిరిపడ్డాడు అతని కళ్ళు ఆమెను అపనమ్మకంగా చూస్తున్నాయి

ఉదయా! నువ్వు నువ్వు! ఆశ్చర్యం విషాదం కలిసి పెనవేసుకున్నాయతని మొహంలో

చేతి గోళ్ళ వేపు గోడల వేపు సీలింగ్ వేపూ చూస్తూ దుఃఖాన్ని తొక్కిపట్టే ప్రయత్నం చేస్తోందామె

అక్కడ నుంచి పారిపోవాలనుంది అక్కడే ఇంకొంచం సేపు ఉండాలనీ ఉందామెకు

ఉదయా ఆర్తిగా అన్నాడతను

వస్తాను సర్ త్వరగా టైప్ చేసి మీరు చెప్పిన టైంకే అందిస్తాను అంటూ వెళ్ళిపోతున్న ఉదయను ఇంకా విభ్రాంతిగానే చూస్తున్నాడు జయరాం

ఆమె ఆమె ఉదయ!

ఎన్నిసార్లు ప్రయత్నించినా తను ఆమె ఉనికిని తెలుసుకోలేక పోయాడు

అలాంటిది తలవని తలంపులా దైవమిచ్చిన వరంలా హఠాత్తుగా ఇక్కడ ప్రత్యక్షమైందామె!

ఉద్యోగం చేస్తోందా?

ఔను చెయ్యకేం చేస్తుంది?

బాబిలా ఉన్నాడో చదువుకుంటున్నాడా?

ఉదయ ఈ వూర్లో ఎక్కడుంటోంది?

ఆమెతో పాటా ఇంట్లో ఎవరెవరున్నారు?

ఎవరు చెపుతారి ప్రశ్నలకు జవాబులు?

ఉదయ కూడా తనను మర్చిపోలేదు!

మర్చిపోయే అనుబంధమా తమది? తను ఆమెకు చేసిన ద్రోహం సామాన్యమైందా?

అన్ని విధాలా తననే నమ్మి తన వాళ్ళందరినీ వదిలేసి తనతో జీవితాన్ని పెనవేసుకున్న ఉదయను వెన్నుపోటు పొడిచి తిరిగి చూడకుండా వచ్చేసిన ద్రోహి తను

ఉదయ ఎంత అమాయకంగా ఉండేది!

తనంటే ఎంత అనురాగాన్ని చూపేది!

కుర్చీలో వెనక్కి జార్లబడి కళ్ళు మూసుకున్నాడు జయరాం అతని కంట్లోంచి రెండు పెద్ద పెద్ద అశ్రుకణాలు జారి జుట్టులో పడి ఇంకిపోయాయి

ఉదయా ఉదయా అని ఆక్రోసిస్తోందతని మనసు

టైప్ చేస్తోంది ఉదయ అన్నీ శుద్ధ తప్పులే అప్పటికే ఉండ చుట్టి విసిరేసిన కాయితాలతో బాస్కెట్ సగం వరకూ నిండిపోయింది


తను వీటినీ రోజా సవ్యంగా టైపు చేసి అతను కోరిన టైంలో అందివ్వగలదా?

కళ్ళలోకి ఉబుకుతున్న నీటి పొరలు ఎంత ప్రయత్నించినా కాగితాల్లో ఉన్న అక్షరాలను చూడనివ్వటం లేదు అవి ఎవరి కంటా పడకుండా ఉండటం కోసం తల బాగా ఒంచుకుని పక్కకు తిప్పుకునీ అవస్థపడుతోంది ఉదయ

అతను జయరాం!

ఎంత యాదృచ్ఛికం!

కలలో కూడా అనుకోలేదు తామిద్దరూ ఇలా



ఎదురుపడతారని

ఇప్పుడిప్పుడే మనసు రాయి చేసుకుంటోంది తను

రాయి చేసుకుందా?

మరయితే ఇప్పుడెందుకీ అలజడి?

కాదు కాదు మనసు రాయి చేసుకున్నానని తను భ్రమపడుతోంది అంతే

తను ఎంతగా వాటిని గుండె లోతుల్లో పాతేసుకోవాలని ప్రయత్నించినా అనేక రాత్రులు అవి వెలుపలికి తన్నుకొచ్చి తనను హింసించి కుళ్ళబొడిచి చంపేవి

ఆ జ్ఞాపకాలు! వాటిలో తీపి చేదు

ఓహ్! లాభంలేదు

ఈ పూట తనింక ఆఫీస్‌లో ఉండటం అనవసరం తను వీటిని సరిగ్గా టైపు చెయ్యగలగటం అసాధ్యం ఇంటికెళ్ళాలి ఏకాంతం కావాలి

చప్పున లేచి నిలబడింది ఉదయ

పర్మిషన్ అడుగుతున్న ఉదయను ఎర్రటి కళ్ళతో చూశాడు జయరాం

ఆమె ముఖం కుంభవృష్టిని దాచుకున్న కారు మేఘాచ్ఛాదిత ఆకాశంలా ఉంది

వెళ్ళు అన్నాడతను బలవంతంగా

ఉదయా అన్నాడు తను మళ్ళీ

వెనుతిరిగి చూడకుండా ఆగి నిలబడిందామె

బాబు బాబు బావున్నాడా!?

ఆ

ఎక్కడుంటున్నారు?



ఆ ప్రశ్నకు సమాధాన మివ్వకుండా చరచరా వెళ్ళిపోయిందామె

ఒక బలమైన నిట్టూర్పు అతని ఆలోచనల్ని తెంచుకుని వెలువడింది

రిక్షాలో ఇంటికొచ్చి తలుపు తాళం తీసి మంచంమీద అస్తవ్యస్తంగా పడుకుంది ఉదయ

ఆనాటి అనుభూతులూ వాటికి సంబంధించిన ఆలోచనలూ తుఫానులో సముద్ర కెరటాల్లా ఉధృతంగా విరుచుకు పడుతున్నాయామె మీద

గతం ఆమెను కోసేస్తోంది రాక్షసంగా తనవేపు లాక్కుపోతోంది

అప్పుడు అప్పుడు!

ఈ నల్లపిల్ల ఉదయకు అంత చక్కని వరుడెక్కడ దొరికాడమ్మా!

లక్కీ ఫెలో మొత్తానికి రాజాలాంటి వాణ్ని కొట్టేసింది

మంచి హోదా గల ఉద్యోగం కూడా చేస్తున్నాట్ట ఇన్ని ఉండి అతను ఉదయను వరించటం ఈ పిల్ల అదృష్టం!

ఇలాంటి సరసోక్తుల్ని వింటూ మా ఉదయకేం బంగారుబొమ్మ! కాస్త రంగు తక్కువనే గానీ చక్రాలాంటి కళ్ళూ కళకళలాడే ముఖం అద్భుతమైన తలకట్టూ అతను దీన్ని కోరి కోరి చేసుకుంటున్నాడు! మురిపెంగా అన్నది ఉదయ తల్లి

అతను జయరాం బావుంటారు తెల్లగా హుందాగా కవ్వించే కళ్ళతో నవ్వులూరే పెదవులతో చక్కని పర్సనాలిటీతో

అతనికి తనలో ఏం నచ్చిందో!

ఆశ్చర్యంగా అబ్బురంగా అనుకుంటోంది ఉదయ

పెళ్ళయ్యాక ఇదే ప్రశ్న తను అడిగితే

నీలో ఏం నచ్చిందా? చెప్పనా? తరవాత నువ్వు నన్ను తిట్టకూడదు నువ్వే అడిగావు గనక చెపుతున్నా అంటూ కొంటెగా ఆమెతో తనకేం

# "మలుపు"

నచ్చాయో అతను వరసగా చెపుతుంటే సిగ్గుతో తలెత్తలేక పోయింది ఉదయ

ఇంకా ఆమెను కాపరానికి పంపలేదు

ఆషాడం అడ్డం వచ్చింది

అది వెళ్ళాక ఆ కాస్త అడ్డూ తీర్చేసి అమ్మాయిని పంపిస్తాం అని ఉదయ తల్లిదండ్రులంటే జయరాం తల్లి సరేనంది

రాక్షసిలా ఈ ఆషాడం ఒకటి!

అత్తాకోడళ్ళూ అత్తా అల్లుళ్ళూ ఒక గడప దాటకూడదట!

అందుకని తను జయరాం దగ్గరకెళ్ళకూడదు అతనిక్కడికి రాకూడదు!

అప్పుడు జయరాం అతని తండ్రి కూడా గుంటూరులోనే ఉద్యోగం చేస్తూ ఉండటంతో అంతా కలిసే ఉండేవారు

ఉదయా! ఎలా?

నీకేమన్నా ఐడియా వస్తోందా? నాకు ఈ ఊర్నుంచి ట్రాన్స్ఫరైనా బావుండేది అప్పుడు నువ్వూ నేనూ కలిసి వేరే ఇంట్లో ఉండేవాళ్ళం అప్పుడీ అత్తలూ గడప దాటటాల గొడవ ఉండేదికాదు


కానీ నా ట్రాన్స్ఫర్ ఇంత అర్జంటుగా ఈ ఆషాఢంలో నే వచ్చెయ్యదే!

ఎలా?

మీ వాళ్ళకీ మా వాళ్ళకీ ఇలాంటి చాదస్తాలకు కొదవలేదు మనకెవరు హెల్ప్ చేస్తారు?

పాపం! ఉదయా జయరాం ఆషాడం పేరుతో నానా హింసలూ అనుభవిస్తున్నారు వాళ్ళిద్దర్నీ కలిపి మనింటికా ఆహ్వానించి కాస్త ఏకాంతం కల్పిద్దాం అని ఒక్కరంటే ఒక్క బంధువు కూడా అనుకోడేం?

విశ్వాసఘాతకులు! ఇంచక్కా మన పెళ్ళికొచ్చి హాయిగా ఎంజాయ్ చేశారు గదా! ఆ కృతజ్ఞతయినా




లేదు మనకింత కష్టమొస్తే ఆదుకోటానికి ఎవరూ ముందుకు రావటంలేదు!

కలికాలం ఉదయా!

బొత్తిగా పక్కవాడి గురించి పట్టించుకోని కాలం!

నో! నా వల్ల కాదు

అసలీ ఎచ్చి నమ్మకాలను సృష్టించిందెవరో గానీ వాళ్ళకు బొత్తిగా ప్రేమతత్వం గురించి తెలీదు!

ఉదయా ఉదయా ఉదయా

ఎలా? ఎలా?

ఇలా ఉండేవి జయరాం ఉత్తరాలు

అవి చదువుతుంటే ఆమెకు నవ్వొచ్చేది

ఏయ్ మొద్దూ ఏం మాట్లాడవేం? అని ముద్దుగా విసుక్కునేవాడు

తనేం చెపుతుంది? ఏమిటి రాయటం!? అంతిదిగా ఉంటుందా!

మరి పెళ్ళి కాకముందేం చేశారో!

తను మాత్రం?

అస్తమానం అతని సామీప్యాన్నే కోరుకోటంలేదూ?

తనూ పెళ్ళి కాక ముందేం చేసింది?

రెండు రోజులకో ఉత్తరం రాసి ఉదయను రెచ్చగొట్టేవాడతను

ఏవేవో ప్రశ్నలడిగి జవాబులివ్వటం లేదని అలిగేవాడు జవాబులివ్వగల ప్రశ్నలేనా అవి!?

కాస్త కూడా సిగ్గు లేదతనికి!

ఒక మహా ప్రవాహంలా పొంగి పొరలే సెలయేరులా ఆమెను చుట్టుముట్టి ఊపిరాడనివ్వకుండా చేసేవాడతను

ఉత్తరాలే ఇలా ఉంటే ఇహ అతన్ని ప్రత్యక్షంగా తనేం ఎదుర్కోగలదు!? చిరునవ్వుతో అనుకొనేది ఉదయ

దాయాది ఒకరు చనిపోతే పదకొండో రోజు నాటికి ఉదయ తల్లిదండ్రులిద్దరూ ఆ వూరెళ్ళారు మళ్ళీ రాత్రి కొచ్చేస్తామని చెప్పి

ఇంట్లో ఉదయ ఆమె చిన్నతమ్ముడు నానీ ఉన్నారు పైట చెంగు బొడ్లో దోపుకుని బూజులు దులుపుతోంది ఉదయ

అక్కా! బావగారు! ఒగురుస్తూ వచ్చి చెప్పాడు నానీ

ఎక్కడ! ఎక్కడరా? ఒస్తున్నారా? ఖంగారుగా సంభ్రమంగా అన్నది ఉదయ గుండె గొంతులో కొస్తున్నట్లున్నదామెకు

ఫుల్ సూట్లో ఉన్న జయరాం అప్పటికే గుమ్మంలో నిలబడి ఉన్నాడు చిరునవ్వుతో

తడబడుతూ అతని చేతిలో బ్రీఫ్‌కేస్ అందుకుని లోపలికి రండి అన్నది ఉదయ కళ్ళు వాల్చుకుని

వచ్చి సోఫాలో కూర్చున్నాడతను

ఉదయ ప్రతి కదలికనూ కుతూహలంగా గమనిస్తున్నాడు జయరాం

అడుగులు తడబడుతున్నాయి ఉదయకు నానీ ఎప్పుడో ఆటలకు జారుకున్నాడు

కాఫీ కలిపి తెచ్చి అతనికిచ్చింది

నువ్వే చేశావా? నవ్వుతూ అడిగాడతను

ఔనన్నట్టుగా తలూపిందామె

అద్భుతంగా ఉంది ఖాళీ కప్పు టేబుల్ మీద పెట్టే నెపంతో ఒంగి ఆమె చెయ్యి అందుకున్నాడు

ఎవరున్నారింట్లో? అన్నాడు

ఎవరూ లేరు చెయ్యి విడిపించుకుంటూ అన్నది ఉదయ ఆమె గొంతు ఆమెకే వినిపించటల్లేదు

ఊరికే ఇంట్లోకీ బయటికి ఏదో పని కల్పించుకుని తిరుగుతున్న ఉదయ ఖంగారునూ తడబాటునూ చూసి నవ్వును అణుచుకుంటూ ఇలా వచ్చి నా పక్కన కూర్చో ఉదయా ఏదైనా మాట్లాడు అలా తిరిగితే బెరుకు తగ్గుతుందా?

పోనీ నే వెళ్ళిపోనా? అనీజీగా ఉందా నీకు? అన్నాడు జయరాం

లేదు లేదు మీరెళ్ళొద్దు అన్నదామె ఆందోళనగా

మరయితే ఇలా వచ్చి కూర్చో

సోఫాలో అతని పక్క తలదించుకుని కూర్చుందామె

ఉదయా! మాట్లాడవా?! మృదువుగా అంటూ దగ్గరగా జరిగాడతను

అతని భుజం ఆమెను ఒరుసుకుంటోంది

అతన్నుంచి వస్తున్న ఇంపోర్టెడ్ సెంటు పరిమళాలామెను మత్తులో ముంచుతున్నాయి

అతని చెయ్యి ఆమె మెడ దగ్గర వెచ్చగా కదుల్తోంది

కొంటెగా చూస్తూ చూపుడు వేలుతో సున్నాలు చుడుతున్నాడు

ఆమె మొహంలో ఒక లజ్జ ఒక మన్మధవిలాసం ఒక ఉత్సాహ దీప్తి ఒక శంకాసంకులత్వం స్పష్టంగా కనిపిస్తూ ఆ ముగ్ధత్వం రెచ్చగొడుతోందతన్ని

భయమేస్తోందా?!

ఊఁ ఊహూఁ!

ఎందుకు? నేను నీ జయరాంని కాదూ?! నా దగ్గరెందుకూ భయం?

అతనడిగే ప్రశ్నలకామె పెదవులు ఒక పట్టాన విడివడటంలేదు

ఇదేమిటి! ఇది ఇది ఇలా అని నాకెందుకు చెప్పలేదూ!? అన్నాడు జయరాం

ఏది? అయోమయంగా అడిగిందామె

ఒంగి ఆమె చెవి దగ్గర గుస గుసలాడాడతను

ఛీ! అంటూ మొహం రెండు చేతులతో దాచుకుంటున్న ఉదయను చూసి పక పకా నవ్వాడతను

ఆమె వంట చేస్తుంటే

అబ్బబ్బ అలా ఆ కూరలన్నీ చేస్తూ టైం వేస్ట్ చెయ్యకు ఉదయా పెరుగూ అన్నంతో సరిపెట్టుకోగలను నేను ఇలా నా దగ్గర కూర్చుని కబుర్లు చెప్పు అలా వంటలో మునిగిపోవద్దు అంటూ ప్రతి చర్యకూ అడ్డొస్తూ వంట చెయ్యనివ్వలేదతను

బలవంతంగా ఒక కూర చేసి చారు పెట్టడం గగనమయింది

# "మలుపు"

ఏమేసుకు తింటారండీ ఏం లేకుంటే ఎలా? అని ఆమె అంటుంటే నీ కబుర్లు కలుపుకు తింటాను ఇంకా అన్నంతో నంచుకోటానికి నీ దగ్గర చాలా ఉన్నాయి అంటూ ఆమె నా వంట గదిలో నుంచి లాక్కొచ్చాడు అలా ఎవరూ లేకుండా ఆ ఇంట్లో అతనితో ఒంటరిగా చనువుగా మసలటం అతను రకరకాల కోరికలు కోరుతూ అల్లరి చేస్తూ అవి తను తీర్చనందుకు అలుగుతూ అన్నం తిననని బెదిరిస్తూ తననే తినిపించమని బ్రతిమాల్తూ

తనను వదలకుండా తిరుగుతుంటే తమాషాగా థ్రిల్లింగ్‌గా ఉంది ఉదయకు

ఓహ్! ఎన్నెన్ని కబుర్లు!

కాలం తరిగిపోతోంది గానీ కబుర్లు తరగటంలేదు!

సాయంత్రం ఊరు నుంచొచ్చిన ఉదయ తల్లి అల్లుడి రాక విని నిర్ఘాంతపోయింది

ఈ కాలం ఎల్లలకి ఏం తొందర! బొత్తిగా పట్టింపులనేవే లేవు! అని విస్తుపోతూ దొడ్లోనే తిరుగుతున్న అత్తగార్ని చూస్తూ ఓ! మేమిద్దరం కలిసి ఒక గడప దాటకూడదు కాబోలు!

తను వెళ్ళిందాకా ఆవిడ దొడ్లోనే కాపురముండేలా ఉంది! అనుకొంటూ రోజుకో ఉత్తరం రాసేలా ఉదయ నుంచి వాగ్దానం తీసుకుని వెళ్ళిపోయాడు జయరాం

మొగుణ్ణి ఇంతలా కొంగుకు కట్టేసుకున్నావేమే అప్పుడే! అంటూ వరసైన వాళ్ళంతా బుగ్గలు నొక్కుకోవటమే

తరవాత ఉదయను గుంటూరు తీసికెళ్ళారు

అక్కడ మళ్ళీ ఒక ప్రహసనం!

ఉదయ అత్తగారు కాంతమ్మ నోరు కాస్త పెద్దది ఓర్వలేనితనం కూడా ఎక్కువే

తన కొడుకు అస్తమానం ఉదయా ఉదయా అంటూ కోడలి వెంట తిరగటం చూస్తుంటే కంపరమొస్తోందామెకు

ఇంతకు ముందేం చేశాడు? తనకి కాగా ఇంత గొప్ప అందగత్తె భార్య అయిందని తెగ మిడిసిపడుతున్నాడు ఇంకా రంభలాంటిది దొరికితే ఇహ భూమ్మీద నిలిచేవాడు కాదేమో! అని గొణుక్కునేదావిడ

ఇదిగో ఈ కూర తరుగు బియ్యం కడుగు పచ్చడి నూరు పులుసు ఉడికిందేమో చూసి తాలింపు పెట్టు అంటూ సాధ్యమైనంత వరకూ ఉదయను వంటగది దాటకుండా చెయ్యటానికి ప్రయత్నించేదావిడ

ఇదంతా జయరాంకు చెప్పలేనంత అసహనాన్ని కలిగించేది

ఆ రోజు

కూర తరుగుతోంది ఉదయ

ఉదయా ఉదయా గదిలోంచి వినిపించిన జయరాం ఎలుపుతో లేవబోతున్న ఉదయను వారించి లీలా అన్నయ్యకు ఏం కావాలో అడుగు మీ వదినె కూర తరుగుతోందని చెప్పు ఈ వంటంతా తానొక్కదాన్నే చేసి తొమ్మిది గంటలకల్లా తండ్రీకొడుకుల్ని ఆఫీసులకి పంపాలంటే నా వల్లకాదు అలా అస్తమానం ఎలుస్తుంటే ఆవిడెళ్ళి గదిలో కూర్చుంటే పనులెల్లా అవుతాయి? నువ్వు చూడు ఏం కావాలో అంటున్న కాంతమ్మను నిస్సహాయంగా చూసి తలవంచుకుని మళ్ళీ కూర తరగటం ప్రారంభించింది ఉదయ

ఏం కావాలన్నయ్యా? అంటూ వచ్చిన వాణిని చికాగ్గా చూస్తూ

ఏం? ఆవిడగారేం చేస్తోంది? నిన్ను పంపిందేం? అంటున్న జయరాం విసుగెందుకో అర్థం చేసుకున్న ఉదయ పెదవులు అప్రయత్నంగా చిరునవ్వుతో విచ్చుకున్నాయి అది చూసి మరింత మండిపడింది కాంతమ్మ

అడిగేవారు మనుషులు కారు కాబోలు అక్కడాయన గారి రుసరుసలు ఇక్కడ ఈవిడగారి ముసి ముసి నవ్వులు అంటూ గొణిగింది

కాఫీ కావాలి మీ వదిన్నే రమ్మను రాత్రి ఆఫీస్ నుంచి తెచ్చిన పచ్చట్ట ఫైలు ఇక్కడ పెట్టాను అది కనపడ్డంలేదు అది నాకిప్పుడు అర్జంటుగా కావాలి వచ్చి వెతికిమ్మను ఆ కూర సంగతేమిటో నువ్వు చూసి ఆవిడగార్నిటు పంపు జయరాం గొంతు స్పష్టంగా వినిపిస్తోంది వంటింట్లోకి

కోడలి చేతిలో కత్తిపీట విసురుగా లాక్కుని దయచెయ్యి తల్లీ ఆ ముచ్చటేదో తీర్చిరా

ఖర్మ! కోడలొచ్చినా నా ప్రాణానికి సుఖంలేదు కొన్ని కొన్ని జీవితాలింతే అన్నది కాంతమ్మ విసుగ్గా

నిజానికి వంట సగానికి పైగా ఉదయే చేస్తుంది పురమాయింపులే కాంతమ్మవి

పదింటికి మగవాళ్ళు ఆఫీసుకెళ్ళాక మిగతా పనులు సాయంత్రం టిఫిను రాత్రి వంట ఇవన్నీ ఉదయ చేస్తుంది

అయినా ఆ ఎల్లు తన కొడుకుతో కలిసి అలా కిలకిల్లాడ్డం మాత్రం నచ్చదు కాంతమ్మకి అది చూస్తే ఆవిడకు కారంలో పడేసి దొర్లించినట్టుంటుంది

ఏం కావాలి మీకు? ఎందుకలా పొద్దస్తమానం ఎలుస్తారు? అక్కడ నన్ను మీ అమ్మగారు తిడుతున్నారు అస్తమానం గదుల్లో ఏం ముచ్చట్లుంటాయని అన్నది ఉదయ మూతి ముడుచుకుంటూ

ఆవిడెందుకూ తిట్టటం? నేనావిడను పిలవలేదుగదా! అన్నాడు జయరాం అమాయకత్వాన్ని నటిస్తూ

చాల్లెండి సరసం!

ఇంకా సరసం మొదలెట్టకుండానే చాలంటే ఎలా?

మీకేం కావాలి? ఇదిగో కాఫీ నే వెడుతున్నా

అబ్బబ్బ ఆగు ఉదయా నేను పదింటికి వెళ్ళిపోతే తిరిగి సాయంత్రం ఆరింటిదాకా రాను గదా ఈ

మధ్య సమయమంతా ఆ వంటింటినే కావలించుక్కూర్చో ఇప్పుడు మాత్రం నాతోనే ఉండు నే వెళ్ళిందాకా

పోనీ నువ్వు వంట చేస్తుంటే నేను నీ వెనకే నీకు అవీ ఇవీ అందిస్తూ అక్కడే ఉందామంటే అక్కడ ఎవరో ఒకరు ఉంటూనే ఉంటారు

ఛ ఈ ఇంట్లో బొత్తిగా ప్రయివసీ అనేది లేకుండా పోతోంది

లాభంలేదు త్వరలో దీనికేదో విరుగుడు కనిపెట్టకపోతే మతిపోయేలా ఉంది నాకు

సరే కనిపెడుదురుగాని లిండి పచ్చుట్ట ఫైలు పోయిందంటున్నారు రాత్రి మీ చేతిలోగాని ఈ గదిలోగానీ అలాంటి ఫైలు చూసిన గుర్తు లేదే నాకు?

పచ్చ ఫైలా పాడా! ఉత్తిదే నిన్ను రప్పించుకోటానికి గబుక్కున తోచిన మార్గమది!

సిగ్గు లేకపోతే సరి

మధ్యన అదెందుకు?

మీకింకేం అవసరం లేదుగా?

ఎందుకులేదు? ఇలా నన్ను ఆనుకుని కూర్చుని కబుర్లు చెప్పు

ఏమిటీ!

మళ్ళీ చెప్పనా?

సరేలెండి మీ కసలు ఇంట్లో పరిస్థితులేం అర్థం కావటల్లేదు చిన్న పిల్లాడికి చెప్పినట్లు ప్రతిదీ వివరించి చెప్పాలి

ఏదో ఒక సాకుతో నన్ను తప్పించుకోటం బాగా తెలుసు నీకు అసలు నాకోసం నువ్వేం చేస్తున్నావో చెప్పు

ఏం చెయ్యాలి మీకు?

స్నానం గినం చేయించాలి

ఇంకా?

తల దువ్వాలి

ఊఁ!

ఆ తరవాత ఒక

ఉదయా వంటింట్లో నుంచి కాంతమ్మ అరుపు వినిపించగానే అతన్ని నెట్టి బయటకు పరుగెత్తింది ఉదయ

డామిట్!

ఇదెక్కడి గొడవ? కాసేపు సరదాగా కబుర్లు చెప్పుకోటానికి లేదు ఇంచక్కా అమ్మ కూడా హాయిగా సావిట్లో కూర్చుని నాన్నతో ముచ్చట్లు చెప్పుకుంటూ కనీసం వంటిల్లు తనకూ ఉదయకూ ఒదలకూడదూ? అప్పుడావిడకీ అరుపులూ వంటా అన్నీ తప్పిపోతాయి గదా ఇహ ఎంత మొత్తుకున్నా ఉదయ గదిలోకి రాదు సాయంత్రమూ అంతే!

తనొచ్చేసరికి స్నానంచేసి ఫ్రెష్‌గా చిరునవ్వుతో ఎదురు రాదు

ఒసారిలాగే స్నానం చేసి తెల్ల చీరా మల్లెపూలా వగైరాలతో తయారయితే ఇలాంటి బోగం వేషాలు మా ఇంట్లో చెయ్యకు అన్నదట అమ్మ

అంతే!

ఆ రోజు నుంచీ ఉదయ సాయంత్రం స్నానానికి ముస్తాబుకి గుడ్‌బై కొట్టి పారేసింది

అమ్మ కూడా ఇంత దారుణంగా మాట్లాడగలదని తనకింతవరకూ తెలీదు

కోడళ్ళు రాగానే ఈ ఆడవాళ్ళు ఎందుకిలా తయారవుతారు?

అలా అభినయిస్తేగానీ అత్తగారి పాత్రకు సహజత్వం రాదా?

తన తండ్రికిలాంటివి పట్టవు

ఇలాంటి క్షుద్ర గృహ రాజకీయాలు ఆడవాళ్ళ మధ్యనే గానీ మగవాళ్ళ మధ్య ఉండవు

చాలా అసహనంగా అసంతృప్తిగా ఉంది జయరాంకు తను కొంచెం సంయమనంతో సహృదయంతో ఉంటే తమ విషయంలో చూసీ చూడనట్లు పోతే ఉదయా తనూ ఆమెను నెత్తిమీద పెట్టుకు చూస్తామని అమ్మకు తెలీదా?

అప్పుడీ ఇల్లెంత కళకళలాడుతూ ఉంటుంది!

ఇలా ఒకరి గురించి ఒకరు రహస్యంగా ఈసడించుకోటాల్లాంటివి ఉండవుగదా!

(ఇంకా ఉంది)


# జీవితం చాలా అపురూపమైనది జీవించండి దర్జాగా



బ్రిల్‌క్రీమ్, మీ వ్యక్తిత్వానికి కొత్త అందం తెచ్చేందుకు ప్రత్యేకంగా తయారు చేయబడింది జిడ్డుగా ఉండని ఈ క్రీమ్, మీ జుట్టుకి కొత్త రూపు సమకూర్చి రోజంతా పొందికగా ఉండేలా చేస్తుంది




బ్రిల్ క్రీమ్ హెయిర్ డ్రెసింగ్ మీ జీవనశైలికి వన్నె తెస్తుంది

OBM/9998 Tel

## పెద్దకథ

# మలుపు

ఆదూరి సావిత్రి

(గత సంచిక తరువాయి)

తరువాత ట్రిప్ సింహాచలం!

కొండ మీద బస్సు ఆగాక మెట్లెక్కి వెళ్ళాలి ఎన్నో మెట్లు లేవు పైన ఉన్నాడు దేముడు అక్కడ శుభ్రంగా రోడ్డు వేసి ఉంది ఫ్రెష్‌గా ఉన్న పనసతొనలు ముంజలూ చూస్తూ దర్శనం చేసుకొచ్చాక కొనుక్కుందాం అన్నాడు జయరాం

తీగ సంపంగి పూలు కొని తల నిండా పెట్టుకుంది ఉదయ చక్కని శువాసనతో ఘుమఘుమలాడి పోతున్నాయవి

కొబ్బరి కాయల, కొనుక్కుని గుళ్ళోకెళ్ళారు దర్శనానికి మాత్రమే టిక్కెట్లు కొన్నారు క్యూలో జనం లేకపోయినా క్యూమాత్రం చాలా పొడవే ఉంది గంధం ఒలిచే ఉత్సవానికి జనం విపరీతంగా వస్తారట

అప్పుడయితే ప్రశాంతంగా చూడటానికి వీలవదని తాము విడి రోజుల్లోనే వెళ్ళారు

లోపల లావుగా ఎత్తుగా ఉన్న స్తంభం దగ్గర కొందరు దణ్ణాలు పెడుతూ ప్రదక్షిణాలు చేస్తూ ఉంటే కుతూహలంగా నిలబడింది ఉదయ

ఇలా కూర్చోమ్మా అన్నాడక్కడ వాటి నంతా మానేజ్ చేస్తున్న పూజారి లాంటాయన

చెక్కిట చెయ్యి చేర్చుకు కూర్చుని ఆయన చెప్పేది వింటోంది ఉదయ

ఈ స్తంభాన్ని కావలించుకుంటే మనసులో ఉన్న కోరికలన్నీ తీరిపోతాయి ఈ స్తంభ స్పర్శతో తీరని కోరికలు కూడా తీరతాయి మనిషికి అయిదు రూపాయల చొప్పున కట్టి మీ దంపతులిద్దరూ కావలించుకోండి అన్నాడాయన

తల ఎత్తి చూసింది ఉదయ అప్పటికే జయరాం కొంచం దూరం వెళ్ళి నిలబడి ఆమె కోసం చూస్తున్నాడు గబగబా వెళ్ళి అతన్ని కలుసుకుని ఆ స్తంభాన్ని కావలించుకుంటే కోరికలన్నీ తీరతాయిటండి

అంటున్న ఉదయ మాటల కడ్డొస్తూ ఏమిటీ! స్తంభాన్ని కావలించుకుంటావా! ఇంకానయం, నన్ను కావలించుకుంటే నీ కోరికలన్నీ వెంటనే తీరిపోతాయనటం నాచురల్‌గా ఉంటుంది గానీ స్తంభాన్ని కావలించుకోటమా! ఛీ! అని నవ్వాడు జయరాం

మీకసలు భక్తిగా భయం సిగ్గూ లేవు! గుళ్ళోకూడా సరసాలే ఎర్ర బడ్డ ముఖంతో అన్నదామె

రక్తీ ముక్తీ పక్కపక్కనే ఉంటాయిలే ఆ రెంటికీ చాలా స్నేహం అందుకని సరసం ఎక్కడాడినా పర్లేదు గుళ్ళో నిషేదం కాదు

సరే పదండి బాబూ! మిమ్మల్ని ఆపటం నా బుద్ధితక్కువ అంటూ హాస్యంగా చెంపలు వాయించుకుంది ఉదయ

దర్శనం చేసుకున్నాక కాంప్లెక్స్‌లో ఉన్న చెప్పులు వేసుకుని దొన్నెల్లో పెట్టి అమ్ముతున్న ముంజలు పనస తొనలు కొనుక్కుని జనం కాస్త పల్చగా ఉన్నచోట కూర్చున్నారిద్దరూ

ముంజల మీద చెక్కులు ఒలిచి అందిస్తోందామె

పసుపు రంగు పట్టు చీర పచ్చ బ్లౌజ్ జడనిండా పచ్చ సంపంగిపూలు తిలకం బొట్టుకింద కొంచం వెడల్పుగా పాకిన దేముడి కుంకుమ కాటుక కళ్ళు

విరబూసిన ప్రకృతి కన్యలా ఉన్నావు ఉదయా అన్నాడు జయరాం

మీకెప్పుడూ నన్ను వర్ణించటమే పని! అంటూ ముద్దుగా విసుక్కుందామె

వైజాగ్ చుట్టుపట్ల ఉన్న సుందర ప్రదేశాలన్నీ చూపించాడు జయరాం ఆమెకు. అతనితో కలిసి వెడితే బీడు భూముల్లో కూడా సౌందర్యం కనిపించేదామెకు

ఆదివారం వచ్చిందంటే వాళ్ళకు ఆట విడుపు

రెండు సంవత్సరాల కాలం కళ్ళెం లేకుండా పరుగెత్తింది

బాబు పుట్టాడు వాళ్ళకు వాడు అచ్చం జయరాం లా ఉంటాడు పేరు రవికిరణ్

ఆఫీస్ నుంచి సరాసరి ఇంటి కొచ్చేస్తాడు జయరాం అతనికింక ఉదయ కిరణ్‌ల తోటిదే లోకం

ఉదయం నుంచీ వాడు చేసిన అల్లరి పనులన్నీ ఆమే ఏకరువు పెడుతుంటే అతను ఆసక్తిగా వింటాడు ముగ్గురూ కలిసి బాల్కనీలో ఆడుకుంటారు

* * * * *

జయరాం ఆఫీస్‌లో కాంతి అనే అమ్మాయి చేరింది తరుచుగా జయరాంతో సంబంధం ఉండే సీటామెది అదీగాక అతనా ఆఫీస్ బ్రాంచికి బాస్ కాంతి బావుంటుంది

ఎర్రగా మండుతున్న మంటలా ఉంటుంది ఆమె సౌందర్యం మగవాళ్ళు మిడతల్లా ఆకర్షింప బడతారు!

ఆమె ఆ ఆఫీస్‌లో అడుగు పెట్టాక అందరి బాహ్య స్వరూపాలూ అలవాట్లు మారిపోయాయి

కాంతి తమతో మాట్లాడితేనే చాలనుకునే వారు ఎవరికి వారే

ఆమె అందరితో నూ సోషల్‌గానే ఉంటుంది కానీ ఆమెకు జయరాం అంటే చెప్పలేనంత ఆకర్షణ అతని అందం హోదాతో పాటు అతనామెను పట్టించుకోక పోవటం కూడా ఒక పెద్ద ఆకర్షణగా మారిందామెకు

అతని నిర్లక్ష్యం ఆమె అహానికో దెబ్బ దాన్నామె సవాల్‌గా తీసుకుంది

శీలం దాన్ని కాపాడు కోటం లాంటి పిచ్చి పిచ్చి సెంటి మెంట్స్ తనకు లేవు ఏమిటి తని అహంభావం?

అతనికి భార్య అంటే చాలా ఇష్టంట! ఇంతా చేస్తే తనే ఆమెకన్నా వెయ్యి రెట్లు అందంగా ఉంటుంది మరి?

అతని పోజేమిటో చూడాలి. ఎలాగయినా సరే అతన్ని తన పాదాక్రాంతుణ్ణి చేసుకోవాలి ఇలా ఉండేవి కాంతి ఆలోచనలు

మగవాళ్ళంతా తన చుట్టూ పిచ్చి కుక్కల్లా తిరగటం ఆమెకిష్టం

క్లుప్తంగా కాంతి మెంటాలిటీ ఇదీ!

నిప్పు సెగకు అతి సమీపంలో ఉన్న వెన్న నెమ్మదిగానయినా కరగటం సహజం

తను అతని కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలియనివ్వకుండా అంతా సహజంగానే జరిగినట్లు ప్రవర్తించేది కాంతి ఇలాంటి వామెకు వెన్నతో పెట్టిన విద్య జయరాం మనసులో కాంతి కొంచం కొంచంగా చోటు చేసుకోసాగింది

సరే ఈ రోజు నాపుట్టిన్రోజు మీ ఒక్కరికే డిన్నరిస్తున్నాను మా ఇంట్లో తప్పకుండా వస్తారుగదూ? ప్లీజ్! మృదువుగా వినయంగా అడుగుతున్న కాంతిని తల ఎత్తి చూశాడు జయరాం

ఆమె అతని కళ్ళలోకి దూసుకుపోయేంత సూటిగా చూసింది

ఆరోజు ఆమె ప్రత్యేకంగా అలంకరించుకుంది దేదీప్యమానంగా వెలిగిపోతోంది

చిలకాకు పచ్చ రంగుకు జరీ బోర్డరున్న బెనారస్ ఆర్గండీ చీర, మాచింగ్ బ్లౌజ్ ఆమె ఒంటి ఒంపుల్ని స్పష్టంగా బహిర్గతం చేస్తున్నాయి మెడలో పొడవుగా ఉన్న సన్నని రెండు పేటల చంద్రహారం పైట మీదుగా వేలాడుతూ మెరుస్తోంది

పొడి పొడిగా ఉన్న నొక్కుల జుట్టును క్లిప్పులో

బిగించి ఒకే ఒక్క గులాబి తురుముకుంది

ట్రిమ్ చేసిన కనుబొమ్మలు తడిగా ఎర్రగా ఉన్న పెదవులు

ఒంగి కాయితం అందుకోబోతున్న కాంతి ఒంపుల్ని స్పష్టంగా చూస్తున్న జయరాం మనసు ఒక్క క్షణం లయ తప్పినట్లయింది

వస్తారు కదూ?' కళ్ళు చిన్నవి చేస్తూ అడిగిందామె

వస్తాను తల తిప్పుకుంటూ అన్నాడు జయరాం

థాంక్స్ సర్ కొంటిగా నవ్విందామె

ఆ రాత్రి ఏడింటికి కాంతి ఇంటికి డిన్నర్‌కెళ్ళాడు జయరాం అక్కడ ఆమె చూపిన చనువూ చొరవా అతన్నొక ఊపు ఊపి వదిలాయి

ఇంట్లో ఎవరూ లేరా' అతని ఆశ్చర్యం

నేనున్నాను గదా? సరిపోనా? అదే మీకు కంపెనీ ఇవ్వటానికి ఆమె కొంటితనం

అదికాదు మీ పెద్దవాళ్ళు

ఎవరూ లేరు నాకు ఏకాకిని'

సారి

ఫర్వేదులెండి

క్షణంలో మూడ్ ఛేంజ్ చేసుకొని చాలా ఉత్సాహంగా ప్రవర్తించింది కాంతి

ఆ తరువాత జయరాం ఏ పని చేస్తున్నా ఆలోచనలన్నీ కాంతి చుట్టూ తిరుగుతుండేవి

అతన్నంత వరకూ లాక్కొచ్చిన కాంతి అక్కడే వదిలెయ్యకుండా ఇంకా ముందుకు లాగింది

జయరాంలో క్రమక్రమంగా వస్తున్న మార్పు తన పట్ల చూపుతున్న ఉదాసీనత ఉదయ గమనించకపోలేదు

మగవాడు ఎన్నేళ్ళు గడిచినా ఇంకా పెళ్ళయిన కొత్తలో లాగే ఉండాలంటే ఎలా కుదురుతుంది?

ఈమె తనది అనే ఒక అచంచలమైన భావంతో పాటు కాలం కూడా తోడయి కొత్త ఉబుకును కొంత తగ్గించటం సహజం అనుకుని సరిపెట్టుకునేదామె ఆమెకు అతను మోసం చెయ్యగలడు అనే భావమే లేదు

ఒక్కోసారి అతని నిర్లక్ష్యం మనసును బాధించినా సర్దుకుపోయేది

ఆమె దైనందిన జీవితం భర్త కొడుకు అనే రెండు భాగాలుగా చీలటంతో ఒక భాగం నిర్లక్ష్యం చేసినా రెండో భాగం దాన్ని కవర్ చేసేది

కిరణ్ ఆటపాటలు ముద్దు మురిపాల్లో మునిగితే ఉదయ జయరాం నిర్లక్ష్యాన్ని అట్టే పట్టించుకునేది కాదు

ఎప్పుడయినా మీలో ఈ మార్పేమిటి? అని ఆమె నిలదీసి అడిగినా నయం' నీ కొడుకు మురిపెంలో పడి నువ్వు నన్ను పట్టించుకోవటంలేదు పైగా నెపం నా మీదకే తోస్తున్నావా' అని తిప్పికొట్టేవాడతను జయరాంను పూర్తిగా తన దాసుణ్ణి చేసుకోటంలో విజయం సాధించింది కాంతి

ఒక వెన్నెల రాత్రి తలనిండా సన్నజాజులతో తడిసిన జాజిమొగ్గలా అతని పక్కన ఒరిగిపోతూ ఎన్నాళ్ళిలా? మనం పెళ్ళిచేసుకుందామండీ లేకుంటే అంతా మనని క్రిటిసైజ్ చేస్తారు అన్నది కాంతి గోముగా అతని జుట్టుతో ఆడుకుంటూ

అప్పటికే ఆమె ఆకర్షణలో పూర్తిగా కూరుకుపోయిన జయరాం విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయాడు

నేను మిమ్మల్నొదలి ఉండలేనండి' అన్నది కాంతి

నీ ఇష్టం వచ్చినట్లే చేద్దాంలే అనేశాడతను



అతనికప్పుడు ఉదయ బాబు గుర్తు రాలేదు

* * * *

తన ఆఫీస్‌లో పనిచేసే కాంతి అనే అమ్మాయిని జయరాం పెళ్ళి చేసుకున్నాడనే వార్త విని దిమ్మెరపోయింది ఉదయ

ఇది నిజమా! నిజమా నిజ ని !

మరి బాబు తను?

జయరాం ఇలా చేశాడా!

అతను తన భర్త! బాబుకు తండ్రి వాడి భవిష్యత్తు నిర్దేశకుడు తమ గురించిన సర్వ బాధ్యతలూ అతనివి

ఇవన్నీ అతనికి గుర్తులేవా?!

ఇంతటి బంధాన్ని అఫ్టాల్ ఒక ఆడదాన్ని మెప్పుకోసం ఒక్క తృటిలో తెంచేశాడా!

ఆమె అందగత్తె అవుగాక

అయితే మాత్రం?

అందానికి ఎంతటి అనుబంధాన్నయినా తుంచేసే శక్తి ఉంటుందా?

ఆ తప్పు అందానిది కాదు అతని మానసిక బలహీనతది

అతని భార్య అయిన తనలో లేని బలహీనత జయరాంలో మాత్రం ఎందుకుండాలి?

తను మగాడు ఎవరూ నిలదీసి ప్రశ్నించరనా?

ఎవరి మీదా ఆధారపడక్కర్లేని స్వతంత్ర జీవిననే అహమా?

ఉదయ మనసు ఉడికిపోతోంది లావాలా సెగలు చిమ్ముతోంది

జయరాం రాగానే అడిగితే నిజమే కానీ నువ్వేదో ఊహించుకుంటున్నావు కాంతి చాలా మంచిది అన్నాడు

ఒకప్పుడు నా విషయంలో కూడా ఇలాగే అనేవారు నిష్ఠూరంగా అన్నది ఉదయ

ఆమె నన్నే నమ్ముకుంది

నేనింకొకర్ని నమ్ముకున్నానా?

అమె ఆమెకెవరూ లేరు

నాకున్నారా?

# మలుపు

జయరాంకెలా చెప్పాలో తెలీటల్లేదు ఉదయ ప్రశ్నలకు తడబడుతున్నాడు ఆ తడబాటు చికాకును కలిగిస్తోంది

మమ్మల్నేం చెయ్యదలుచుకున్నారు?

ఏం చెయ్యటమేమిటి?

నేను మీ మీద కేసు పెడితే?

ఈ విషయం ఆలోచించే కాంతి మా పెళ్ళికి సాక్ష్యాదారాలు లేకుండా చేసింది

జయరాం మొహం చూడాలంటే మొదటిసారిగా అసహ్యమేసింది ఉదయకు

అనదలుచుకున్నవన్నీ అప్పుడనేసింది సంకోచం లేకుండా

నీకిష్టమయితే ఈ ఇంట్లో ఉండు లేకుంటే

లేకుంటే? అతని మాట కద్దుమొస్తూ రెట్టించింది ఉదయ

నీ ఇష్టం అనేసి వెళ్ళిపోయాడు జయరాం

కోపం ఉక్రోషం నిస్సహాయత పట్టుదల ఒక్కసారిగా కమ్ముకున్నాయామెను

ఒక పాటకు స్పందిస్తే ఒక బాధకు చలిస్తే ఆ కన్నీళ్ళకు ఆడా మగా తేడా లేదు వాటికో అడ్డు కట్ట లేదు

ఆమెలో ఆ శోకం ప్రవాహంలా ప్రవహించి ప్రవహించి ఆగిపోయింది

తరువాత గుండె దిటవు చేసుకుంది

ఇప్పుడు తనేం చెయ్యాలి?

రెండు కాపురాలు మెయిన్‌టెయిన్ చెయ్యటం కష్టం అనే నెపంతో బహుశా అతను కాంతిని ఈ ఇంటికే తీసుకురావచ్చు ఇంత జరిగినా తను చేసింది తప్పని అనుకోలేని ఆ మనిషి ఆమెనిక్కడికి తేవటానికి మాత్రం వెరుస్తాడనుకోటం తన భ్రమ

ఎందుకిలా జరిగింది?

మగాడిలో ఇలాంటి దౌర్జన్య ప్రవృత్తి ఎందుకిలా పెరిగిపోతోంది?

జయరాం ప్రవర్తన కర్థమేమిటి?

తను అతని మీద ఆదారపడి బ్రతుకుతోంది గనుక తను అతని ప్రతి చర్యనూ సమర్థించి ఆమోదించాలే గానీ ప్రశ్నించగూడదనా?

అతనేం చేసినా ఏ ఆదారమూ లేనిది గనుక తను చచ్చినట్టు పడుంటుందనా?

బిడ్డతో ఏకాకిగా బయటకెళ్ళి బ్రతకలేదనే తన నిస్సహాయతే అతనికి అలుసుగా పరిణమిస్తోందా? ఆడదాని జీవితానికింత భద్రత లేకపోవటానికి కారణం తనకు మగాడే భద్రతనివ్వాలని ఆమె ఆలోచించటం తన మనుగడ కోసం తను కొంచెం కూడా ప్రయత్నించకుండా భర్తమీద పేరసైట్‌లా జీవించటం

ఇవే కారణాలు మగాడి అహంబావానికివే కారణాలు

కాంతిలాంటి చీడ పురుగులు తమని పట్టకుండా చూసుకోవటం జయరాం లాంటి బాధ్యత భార్యాబిడ్డలు వాళ్ళ పట్ల తన బాధ్యత మమకారం ఆ చీడకు యాంటీగా పనిచెయ్యాలి కానీ

తమ విషయంలో అలా జరగలేదు

తనూ బాబూ కాంతీ అతనూ కలిసి ఒకే ఇంట్లో ఉండటం అసాధ్యం

అతను నీ ఇష్టం అనేశాడు

ఇంకా తను అతన్ని దేవిరించటం అనవసరం

ఒక నిర్ణయానికొచ్చేసింది ఉదయ

తనవీ బాబువీ బట్టలు తన నగలు ఇంకా ముఖ్యమైన వస్తువులూ సర్దుకుంది ఆత్మస్థయిర్య మనే బలమైన తోడును వెంట తీసుకుని మెడ్రాస్‌లో ఉన్న తన స్నేహితురాలింటికి వెళ్ళిపోయింది


ఇదేమిటింత హఠాత్తుగా ఊడిపడ్డావ్?! అలా ఉన్నావేమిటి? ఆదుర్దాగా అడిగింది లత

అంతవరకూ బిగబట్టి ఉంచిన దుఃఖం ఒక్కసారిగా రిలీజయింది

లతను పట్టుకుని ఏడిచేసింది ఉదయ

ఉదయ చెప్పిందంతా నిదానంగా విన్నది లత

నువ్వేం అధైర్యపడకు మేమున్నాం అని వెన్ను






## ఛాయాచిత్రాల పోటీలో ప్రత్యేక బహుమతి రు. 250/- పొందిన ఫోటో



ఉషోదయం'

పొటో శ్రీ కె బవానీ శంకర్

సాంకేతిక వివరాలు

స్పీడ్ 1/250 సె 125 ఎ ఎస్ ఎ (బ్లాక్ అండ్ వైట్) లెన్స్ నార్మల్ సమయం ఉదయం

తట్టి ధైర్యం చెప్పిందామె

ఉదయ గ్రాడ్యుయేట్ లత ఆమె బర్త మోహన్‌ల సాయంతో టైపు షార్ట్‌హాండూ పాసయి ఉద్యోగంలో చేర్చింది

నీలాంటి స్నేహితురాలు ఎంతమందికుంటుంది? ఇది లేని నిర్భాగ్యుల గతేమిటి? నువ్వు లేకుంటే నేనేమయి ఉండేదాన్నో కృతజ్ఞతగా అంటున్న ఉదయను వారిస్తూ నేను నీకు పెద్దగా చేసిందేముంది? కాస్త అండగా ఉన్నానంతే మిగతావన్నీ నీ కష్టంతోనే నువ్వు సాదించుకున్నావు అన్నది లత స్నేహంగా

ఉదయ ఉద్యోగం చేస్తోంది బాబు చదువుకుంటున్నాడు

లత ఏం చెప్పిందో తండ్రి గురించి ఏమి అడగడు వాడు పగలంతా తరుముకొస్తున్నట్లు గడిచిపోయేది ఉదయకు రాత్రి బాబు కూడా నిద్రపోయాక మిగిలిపోయిన ఏకాంతం ఆమెలోని గత స్మృతుల్ని తోడి తెచ్చి ఆమె ముందు కుప్పపోసేది

తనూ జయరాం ఎంత అన్యోన్యంగా ఉండేవారు! అతని ప్రతి కదలికా ప్రతి స్పందనా తనకు గుర్తే!

మరి అతనెలా మర్చిపోగలిగాడు? బాద్యత మమత అనే బంధాల నుంచి అంత ఈజీగా ఎలా తప్పించుకోగలిగాడు? బంధుత్వాన్నెలా తెంపేసుకోగలిగాడు?!

జయరాం ఎందుకిలా చేశారు? మనం పెంచుకున్న కుక్క చనిపోతే ఆ దిగులు మన గుండెల్లో నుంచి కొన్నాళ్ళ దాకా పోదు

అలాంటిది సంవత్సరాల తరబడి మనం కలిసి కాపరం చేశాం మనసునూ శరీరాన్నీ పంచుకున్నాం వాటిని ఏకం చేసుకుని ఒక బిడ్డకు జన్మనిచ్చాం

ఇలా బాబుతో సహా నన్ను ఒంటరి ఆడదాన్ని కబళించటానికెప్పుడూ కబంధ హస్తాల్ని చాపుకుని వుండే ఈ సమాజంలోకి నిర్దాక్షిణ్యంగా ఎలా విసిరెయ్యగలిగారు?!

ఏ దురదృష్ట క్షణాలు మీలో ఉండే మానవత్వాన్ని సమూలంగా పెకలించి వేశాయి?

ఒంటరిగా ఈ సుదీర్ఘమైన జీవితాన్ని నేనెలా గడపను జయరాం ఎలా? ఎలా? ఎలా?

ఎన్ని రాత్రుల్ని పోగేసుకుంటే ఒక సంవత్సరమవుతుంది? ఎన్ని సంవత్సరాల్ని కుప్ప చేస్తే జీవితం పూర్తవుతుంది?

నా వల్ల కాదు జయరాం ఈ చిన్ని ప్రయాణానికే నేను చాలా అలిసిపోతున్నాను మీరు తోడు లేకుండా నేనీ సుదీర్ఘమైన ప్రయాణాన్ని చెయ్యలేను

నేను బాబు మీకు గుర్తురామా?

ఉదయ ఆలోచనలకూ కన్నీళ్ళకూ అంతం

ఉండేదికాదు

అతనికి లేని వ్యధ నీకు దేనికి? ఆత్మాభిమానంతో అతన్ని వదిలేసి వచ్చిననాటి నీ ధైర్యం ఏమయిపోయింది?

ఎవతినో పెట్టుకుని హాయిగా అతను జీవితాన్ని ఖైలాపచ్చీసుగా గడిపేస్తుంటే నువ్వు నీ కొడుకుని పెట్టుకుని ఎందుకిలా కుమిలి పోవాలి?

అతనికి లేని సెంటిమెంట్ నీకు ... ...?

నువ్వు ఇరవయ్యో శతాబ్దానికి చెందిన స్త్రీవి బి సి నాటి యువతిలా ఆలోచించకు వివేకవంతంగా నీ జీవితాన్ని నువ్వే తీర్చిదిద్దుకో

మా వారి ఫ్రెండ్ అబిలాష్ తెలుసుగా? అతను నువ్వంటే ఇష్టపడుతున్నాడు నీ గురించి అతనికంతా తెలుసు నీకభ్యంతరం లేకపోతే నిన్ను పెళ్ళి చేసుకోటానికి సిద్ధంగా ఉన్నాడు ఈ అవకాశాన్ని కాలదన్నుకోకు అని నచ్చచెప్పటానికి ప్రయత్నించేది లత

అభిలాష్‌నా!

ఛీ!

తొలిసారిగా పవిత్రమైన తాళితో సహా తనను తాకిన పురుషుడు జయరాం తన సర్వస్వానికి అధినేత తన ప్రతిస్పందనకూ నిర్దేశకుడు తన జీవితానికి అర్థం అతను తన బిడ్డకు తండ్రి

ఆ అనుబంధం అనురాగం తెంచుకుంటే పోయేవి కావు

అఫ్‌కోర్స్! అతనికా ఉద్దేశ్యం లేకపోవచ్చు




## మలుపు

ఇది సెంటిమెంటుకాదు ఇదో అనుభూతి ఈ అనుభూతికో అక్షర రూపాన్నివ్వటం అసాధ్యం

ఒక స్థానాన్ని ఇంకొకరెప్పటికీ ఆక్రమించలేరు ఒక తల్లికి ఇద్దరు బిడ్డలుంటే ఏ కారణానో ఒక బిడ్డదూరమయితే రెండో బిడ్డ ఆ లోటును పూడ్చలేడు ఎవరిస్థానం వాళ్ళదే!

అలాంటిది తన భర్త స్థానాన్ని ఎవరోవచ్చి పూడ్చగల రనుకోటం భ్రమ ఏ విషయంలో జయరాం తనకు గుర్తురాకుండా ఉంటాడు

ఈ కంపారిజన్‌తో కూడిన జీవితం ఎంత అసంబద్ధంగా అసహ్యంగా ఉంటుంది? ఇంకో వ్యక్తినెందుకు దీనికి బలిచెయ్యాలి?

జయరాం దుష్టుడూ నికృష్టుడే కావచ్చు

ఒకప్పుడు తనను అపురూపంగా ... కున్నాడు అనే కృతజ్ఞత మాత్రం కాదిది అల ... కుంటే తనుకూడా అతన్ని కొన్నిరెట్లు ఎక్కువ అపురూపంగా చూసుకుంది

రెంటికి చెల్లు

ఇప్పుడు తను హఠాత్తుగా వచ్చేసి తప్పయి పోయిందని క్షమాపణ చెప్పి తనను ఏలుకోవాలనే కోరిక తనకులేదు

చేతిలో ఉన్న సున్నితమైన అద్దాన్ని ఇచ్ఛాపూర్వకంగా అతను కరుకురాతికేసి విసిరికొట్టాడు అది తుత్తునియలై పోయింది తిరిగి దాన్ని అతికించాలనే ప్రయత్నం ఎవరివేపునించి జరిగినా అది వ్యర్థం

అసలెందుకిలా జరిగింది? ఎందుకు జరగాలి? ఇదే తన ప్రశ్న అలా జరకుండా ఉంటే ఎంత బావుండేది అనే ఆశ జరిగినందుకు బాధ అంతే ఆ నాటి జీవితాన్ని ఆ మధురమైన అనుభూతుల్ని తలుచుకు తలుచుకు దు ఖిస్తుండేది ...

అబిలాష్‌ని జయరాంలా చూడగల... అసాధ్యం అసలే మగాణ్ణి తను అలా చూడలేదు తన మెంటాలిటీ ఇంతే అ... ...

(ముగింపు ... వారం)


# తెలుగులో భారత రాజ్యాంగ శాసనము




వెల రూ.26-50

మనకోసం మనమే తయారుచేసుకున్న రాజ్యాంగ శాసనము యొక్క గొప్పదనమును, మన హక్కులు, బాధ్యతలు, అందరూ తేలికగా తెలుసుకొనుటకు ఉపకరించే ఒకే ఒక తెలుగు అనువాదము. చదువుకున్నవారు, చదువు లేనివారు, న్యాయవాది, రాజకీయవాది అనే భేదము లేకుండా, అన్ని సందర్భాలలో, అందరికీ ఉపయోగపడే పుస్తకం ఇది!

రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నరు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వాటి సభ్యులు, వీరి ఎన్నికలు వీటన్నింటికి ఏర్పరచబడివున్న విధులను తెలియపరుస్తూ, భారత స్వాతంత్ర్య ఫలమును ప్రజలందరూ సమానంగా అనుభవించేందుకు నిర్దేశించ బడిన రాజ్యాంగ శాసనానికి తేట తెనుగు అనువాదం!

పార్లమెంట్, శాసన సభల సభ్యులతోబాటు ప్రజలందరి వద్ద తప్పక ఉండవలసిన ఒడంబడిక చట్టము.

పోస్టు ద్వారా పొందదలనుకుంటే రూ. 3-50 అదనంగా చేర్చి పంపండి

'బాలాజీ' వారి ప్రచురణ
భారతీయ శిక్షా చట్టము
వెల రూ. 15-75

BALAJI PUBLICATIONS
103, PYCROFTS ROAD MADRAS-600 014

పెద్దకథ

# మలుపు

ఆదూరి సావిత్రి

(గత సంచిక తరువాయి)

ఉదయ అలా వెళ్ళిపోతుందని అనుకోలేదు జయరాం ఆమె పుట్టింటికీ అత్తింటికీ కూడా వెళ్ళలేదని తెలుసుకుని కళవళపడ్డాడు

కాంతి తన ప్రేమసాగరంలో ముంచి అలాంటి ఆలోచనలతని దరి చేరనివ్వకుండా ఆపింది కొన్నాళ్ళు అతని జీవితం కాంతి ప్రేమలో అడ్డూ అదుపూ లేకుండా సాగిపోయింది

ఆ తరువాత వాళ్ళ సహజ ప్రవృత్తులు బయటపడసాగాయి

అతనికామె పట్ల బాధ్యత లేదు ఆమెకతని పట్ల అనుబంధంలేదు!

ఇలాంటి పరిస్థితుల మధ్యే వాళ్ళకో పాప పుట్టింది

నువ్వా స్లీవ్‌లెస్ బ్లౌజులు మానెయ్యి నాకసహ్యం అనేవాడు జయరాం

ఇలా నాకిష్టం ఒకరి అసహ్యాన్ని లెక్కచేసే అలవాటు నాకు లేదు నిర్లక్ష్యంగా అనేది కాంతి

నువ్విలా వుండటం నాకిష్టంలేదు

ఒకప్పుడిలా ఉండటాన్నే ఇష్టపడి నా చుట్టూ తిరిగేవారు

దెప్పుతున్నావా?

గుర్తు చేస్తున్నాను

నువ్వే నువ్వే నన్ను నీ వలలోకి లాక్కున్నావు

నాన్సెన్స్! వల్లోకి లాక్కోవటమేమిటి! ది గ్రేట్ జయరాం చక్రవర్తుల వారు ఇంత చీప్‌గా మాట్లాడుతుంటే ఎబ్బెట్టుగా ఉంది ఎవరో పల్లెటూరి వాళ్ళు వాడవలసిన డైలాగ్సవి ఇప్పుడు వాళ్ళూ మానేశారు ఎగతాళిగా అన్నది కాంతి

జయరాం మొహం ఎర్రబడింది

అసలు నువ్వు ముందా ఉద్యోగం మానెయ్యి ఉద్యోగం పేరుతో నువ్వు పదిమంది మగాళ్ళ మధ్య రాసుకుంటూ పూసుకుంటూ తిరగటం నాకు నచ్చదు పట్టుదలగా అన్నాడతను

ఇప్పుడు నేను కొత్తగా ఎబ్బెట్టుగా ప్రవర్తిస్తున్నదేం లేదు నేను ఆఫీస్‌లో ఉద్యోగం చేస్తూనే మీకు పరిచయమయ్యాను నా మెంటాలిటీ ఎలాంటిదో మీకప్పుడే తెలుసు అది నచ్చే మీరు మీ భార్యను కూడా కాదని నన్ను చేసుకున్నారు

ఇహపోతే మీరెంత సంపాదనాపరులయినా ఆ సంపాదన మీ భార్యా పిల్లలకే అక్కరకు రాలేదు పొట్ట చేత పట్టుకుని వాళ్ళు రోడ్డున పడ్డారు

నేను మాత్రం ఇలాంటి నిలకడలేని మగాడి సంపాదనను నమ్ముకుని ఉన్నది ఊడగొట్టుకొనేంత అవివేకిని కాను గోళ్ళకు పాలిష్ వేసుకొంటూ నిదానంగా అన్నది కాంతి

ఆమె నిర్లక్ష్యాన్ని చూస్తుంటే మండిపోతోందతనికి ఆమె ఉదయ పేరెత్తటం మరి కష్టంగా ఉంది ఉదయా బాబూ గుర్తొచ్చి మనసు కలుక్కుమంది కాంతి మీద కోపం ఉవ్వెత్తున పొంగింది

అయితే నువ్వా ఉద్యోగం మానవా?

నో! నెవ్వర్

అలా అయితే నన్నే పోగొట్టుకుంటావ్

నిర్లక్ష్యంగా నవ్వేసి హాండ్ బాగ్ ఊపుకుంటూ వెళ్ళిపోతున్న కాంతిని చూస్తుంటే మంటగా ఉంది జయరాంకు కోపం అవమానం అతన్ని ఊపేస్తున్నాయి

కాంతిమీద అతని ఆంక్షలు ఎక్కువయినకొద్దీ ఆమెలో తిరుగుబాటుతనం పెరిగి పోసాగింది అదీకాక జయరాం మీద పూర్వపు ఆకర్షణ లేదామెకు

కొత్తగా కొన్న వస్తువు మీద మొదట విపరీతమైన మోజుంటుంది ఆ తరువాత ఆ వస్తువు నాది అనే ఒక అచంచలమైన భావం కలుగుతుంది అప్పుడే మోజు నశించి నిర్లక్ష్యం ఏర్పడుతుంది

కాంతీ జయరాంల మధ్య ఇంతకన్నా గట్టి బంధం ఏర్పడలేదు

కట్ట కొదిగిన నీర మేక ముఖంగా పోతే కట్ట తెగిన నీరు బహుముఖాలుగా పోతుంది

కాంతి కట్ట తెగిన నీరులాంటిది

ఒక చూరు కింద ఉన్నా బొత్తిగా కలియని మనస్తత్వాలతో ఒకరినొకరు శత్రువుల్లా ట్రీట్ చేసుకొంటూన్నారిద్దరూ

కాంతి ఉదయలా ప్రవర్తించటం లేదని జయరాంకు అసంతృప్తి

జయరాం తనమీద పదే పదే అధికారాన్ని ప్రదర్శించబోవటం ప్రతి విషయానికీ హద్దు లేర్పరచటం అతని మాటే చెల్లాలని పట్టుబట్టటం ఇవన్నీ కాంతికి నచ్చటంలేదు

తనకేదో పెట్టి పోషిస్తున్నట్లు అతని జులుమేమిటని కాంతి ప్రశ్న

ఒక చెట్టుకూ ఒక తీగకూ ఉండే సున్నితమైన బంధం రెండు విడి విడి చెట్లకుండదు

ఉదయది తీగలా అల్లుకు పోయే మనస్తత్వమయితే కాంతిది నిర్లక్ష్యంగా తనకు తానే మనుగడ సాగించుకోగల చెట్టులాంటి మనస్తత్వం

ఈ తేడా జయరాంకు ఇప్పుడు తెలుస్తోంది

కానీ టూ లేట్!

ఉదయ కోసం అతను చేసిన ప్రయత్నాలు ఫలించలేదు

కొన్ని కొన్ని అందాలు చూసి ఆనందించటానికేనని అందంగా ఉందిగదా అని సముద్రంలో దూకి చావమనీ అతను గ్రహించేసరికే అతను చాలా కోల్పోయాడు కానీ అతను కాంతిని వదిలి పోవటంలేదు అప్పుడు ఉదయ నొదిలేసినట్లుగా ఇప్పుడు కాంతినొదిలి ఒంటరిగా గడపాలంటే భయంగా ఉంది

అదీకాక అప్పుడు ఉదయ నుంచి విడిపోవటానికి మహాప్రవాహంగా పనిచేసిన కాంతి అనే ఫుషింగ్ ఇప్పుడు కాంతి నుంచి విడిపోవడానికి లేదు

అందుకే మనశ్శాంతికి దూరమవుతున్నా ఆమెతోనే మనుగడ సాగిస్తున్నాడు

ఇప్పుడతనికి ఉదయ బాబు తరుచుగా గుర్తొస్తున్నారు ఎక్కడున్నారో ఏమయ్యారో!

ఉదయ ఆత్మహత్య చేసుకుని ఉండాలి లేదా ఎవర్నయినా పెళ్ళి చేసుకొని వుండాలి

ఈ రెండో ఊహ చేదుగా ఉందతనికి నో! ఉదయ ఎవర్ని పెళ్ళి చేసుకోదు ఆమె తనది

అతను మగవాడు!

ఇలా ఆలోచించటమే అతనిలాంటి వాళ్ళ సహజ గుణం

కాంతి విశృంఖలత్వాన్ని బలవంతంగా భరిస్తున్నాడు జయరాం ఆమె అంటే అతనికో రకం బెదురు ఆ బెదురు భయం వల్ల ఏర్పడ్డది కాదు తన కిష్టం లేని అనేక సంఘటనలు తన జోక్యం మూలాన కళ్ళ ముందే జరిగిపోతాయని

కాంతి ప్రవర్తన మూలాన చాటుగా అనేకమంది తన గురించి కామెంట్ చేసుకోటం హేళనగా నవ్వుకోటం జయరాంకు తెలుసు

అయినా అతనేం చెయ్యలేకపోతున్నాడు తను కలగజేసుకుని ఏమైనా అంటే కాంతి ఇంకా రెచ్చిపోతుంటుంది అందుకని సాధ్యమైనంత వరకూ ఉదాసీనంగా ఉండటానికే ప్రయత్నిస్తాడతను ఈ సమయంలో అతనికి అనుకోకుండా ఉదయ కనపడటంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు జయరాం పూర్వపు సంఘటనలన్నీ ప్రచండ వేగంతో అతన్ని చుట్టుముట్టాయి

తమ పెళ్ళి ఆషాఢంలో అనుకోకుండా తను

వెళ్ళటంతో ఆమెలో కనిపించిన స్నేహస్నిగ్ధ సౌందర్యం ఆమె మెత్తని ప్రవర్తన ఆమెతో ఏకాంతం కల్పించుకోటం కోసం తను పడిన పాట్లు వైజాగ్‌లో గడిపిన సుందరమైన జీవితం ఆమె కళ్ళలో తన పట్ల కనుపించే అనురాగం ఆత్మీయత ఆరాధన నమ్మకం తమమధ్య చిరు చిరునగవులతో అవతరించిన బాబు పాలకుండ లాంటి తమ సంసారంలోకి విషబిందువులా ప్రవేశించిన కాంతి తన అసమర్థత తొందరపాటు

తనను తిరస్కరించిన భర్త అకృత్యం పట్ల ఆనాడు ఉదయ మొహంలో కనుపించిన విభ్రాంతి వెన్నుపోటు తిన్న మనిషిలా ఆమె చేసిన ఆక్రందన ఆ కళ్ళ నిండా కోపం దుఃఖం దిగులు

ఇవన్నీ జయరాం మనసును నలిపేస్తున్నాయి తరవాత కాంతితో తన జీవితం ఆ చేదు అనుభవాలు పాప దానితో ఏర్పడ్డ అనుబంధం



కూడా గుర్తొస్తూ ఎచ్చెక్కిస్తున్నాయతనికి

కొడుకు గుర్తొస్తున్నాడు నిలవరించుకోటం కష్టంగా ఉంది

ఉదయను ఎలా అయినా కలుసుకోవాలి మన్నించమని అడగాలి గతాన్ని మర్చిపోయి తనతో కలిసి జీవించమని అర్థించాలి బ్రతిమాలి ప్రార్థించాలి ఇలా అనుకున్నాక ఆగలేకపోయాడు జయరాం వరుసగా మూడు రోజులు ఆఫీస్‌కు రాలేదు ఉదయ లీవ్ పెట్టింది

ట్రాన్స్‌ఫర్ కోసం ప్రయత్నిస్తున్నట్లు కూడా తెలిసింది ఆమె ఇహ తన మొహం చూడదా? మళ్ళీ కనపడదా? చేజిక్కిన పెన్నిధి జారిపోతున్నట్లుందతనికి నిర్విరామంగా ప్రయత్నించి ఎలాగయితేనేం ఉదయ ఉంటున్న చోటును తెలుసుకున్నాడు

జయరాంను చూడగానే ఉదయలోని నిగ్రహం ఒక్కపెట్టున సడలిపోయింది నెలల తరబడి మంచం పట్టిన మనిషిలా తయారయిందా నాలుగు రోజులకే

ఇహ ఆపుకోలేక లతకు టెలిగ్రామిచ్చింది వెంటనే బయల్దేరి రమ్మని

అమ్మయ్య! బాబు కేమయిందోనని హడిలి పోయాను ఎందుకలా టెలిగ్రా మిచ్చావ్? నువ్వేమిటిలా అయిపోయావు?ఏం జరిగింది? ఆందోళనగా అడిగింది లత

జరిగిందంతా ఉదయ చెపుతుంటే మొహం

# మలుపు

చిట్లించుకుని విన్నది లత

హా! నా ప్రాణసఖీ! క్షమించు అంటూ కాళ్ళావేళ్ళా పడ్డాడా? ఆ కాంతితో జీవితం రొటీన్ అయిపోయిందటనా? మళ్ళీ ఈ ఉదయ కావాలా? వెటకారంగా అన్నది లత

ఇంకా క్షమాపణల దాకా రాలేదు త్వరలో నే రావచ్చు నా అడ్రస్ తెలుసుకునే ప్రయత్నంలో ఉండి ఉంటారు అన్నది ఉదయ నవ్వుతూ

లతను చూశాక కాస్త ఊపిరందినట్లయింది ఉదయకు

సరే! నువ్విట్లా జబ్బు పడ్డదానిలా తయారయావెందుకూ? నన్నెందుకు పిలిపించావు? అనుమానంగా అడిగింది లత ఆమెకు జయరాం అంటే సదభిప్రాయం లేదు అతన్ని తలుచుకుంటేనే వెగటామెకు

ఉదయ జీవితాన్ని మూడేళ్ళు అనుభవించి సర్వనాశనం చేసి పారేశాడు ఈ ఇడియట్ తాళిబొట్టూ తొలిస్పర్శా అంటూ జన్మంతా ఒంటరిగా దిగులుగా ఏడుస్తూ గడిపేస్తానంటూంది ఇహ దీన్ని మార్చటం ఎవరి తరమూ కాదు వాడు దీనితో ఎంజాయ్ చేశాడు చల్‌మోహనరంగా అంటూ ఇంకో దానితో జల్సా చేశాడు ఇప్పుడు మళ్ళీ ఇద్దర్నీ పెట్టుకుని గేమ్ ఆడదామని చూస్తున్నాడు ఈ ఎచ్చిమొద్దు వాడిని చూడగానే ఎచ్చిదానిలా తయారయింది వాడు మళ్ళీ దీని మీద ఏం ట్రిక్కులు ప్లే చెయ్యదల్చుకున్నాడో మంటగా అనుకుంది లత

నా మనసేమిటో నాకే అర్థం కాలేదు లతా అయోమయంగా తట్టుకోలేనట్టుగా అనిపించింది నా బాధను అర్థం చేసుకుని ఓదార్చగల తోడు కావాలనిపించింది ఇలాంటి సమయంలో నాకు నువ్వు తప్ప ఇంకెవరు గుర్తొస్తారో అన్నది ఉదయ

ఏం నిర్ణయించుకున్నావ్? అన్నది లత

అంటే?

అతనొచ్చి అడిగితే?

అడుగుతాడా?

అడగాలనుందా నీకు?

తెలీదు కాసేపు అలా అడిగితే బావుండుననిపిస్తోంది నా కోసం తనెంత తహతహ లాడుతూ వెతికి నిరాశపడ్డాడో చెపుతుంటే వినాలని కుతూహలంగా ఉంది

మరి కాసేపు అతని మొహమే చూడకూడదని అతను రాకుండా ఉంటేనే బావుండుననిపిస్తుంది

రాకపోతే

నా గురించి అతను ఆలోచించటమే లేదు ఆ బాధ వేదన అతనికి లేనే లేవు హాయిగా సంతోషంగా ఉన్నాడు అని ఊహించటం భరించలేనట్లనిపిస్తోంది నాకేం తెలీటల్లేదు లతా కానీ ఈ గుండెకోత ఈ పర్షణ మాత్రం


క్లియరెన్సు అమ్మకం - ధరల తగ్గింపు



నేషనల్ టూ–ఇన్–వన్ రు 240/– లకే పన్నులతో సహా ఫ్యాక్టరీ నుండి కొనుగోలు చేయవచ్చును నేషనల్ జపాన్ మోడల్ టూ–ఇన్–వన్ అతి చక్కనైన కాబినెట్‌లో అమర్చబడినది ఆటోస్టాప్ ఏ పి బ్యాటరీ సిస్టమ్ కలదు మొదటి 100 ఆర్డర్లకు ఉచితంగా ఒక రిస్టువాచి కూడా పంపబడును నేడే మీ ఆర్డరు పంపుటకు త్వరపడండి

ఇంగ్లీషులో వి పి పార్శిల్ కొరకు వ్రాయండి

GOOD LUCK CO., (W I)
136, New Layalapur, DELHI-110051



వర్షాకాలము శీతాకాలము ఎండాకాలము



అన్ని కాలములలోను పసందైనది




ప్యాట్నీ ఆఫ్ సీజన్


శ్రేష్టమైనది మేలైనది
ఇప్పుడు గొప్ప తగ్గింపు ధరతో
త్వరపడండి, లాభం పొందండి


PATNY CEILING FANS

మెకానో మార్కెటింగ్

67 & 68 షినాయ్ ట్రేడ్ సెంటర్ పార్కులేన్ సికింద్రాబాద్ ఫోన్ 72659 820451

డీలర్లు: మెస్సర్స్ శ్రీనివాస ఫర్నిచర్ వర్క్స్, మైలవరం రోడ్డు నూజివీడు, (కృష్ణా జిల్లా) 2) మెస్సర్స్ ఎల్ వి ఆర్ అసోసియేట్స్, ప్రేమమందిరం, గవర్నరుపేట, విజయవాడ, ఎ పి 74781 3) మెస్సర్స్ భారత్ ఎలెక్ట్రానిక్సు, ఆలమ్‌పల్లిరోడ్డు, వికారాబాద్ 4) మెస్సర్స్ ఫర్నిచర్ సెంటర్, మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం, ఫోన్ 4071




భరించలేకపోతున్నాను అంటూ తన ఒడిలో మొహం దాచుకుని పసిపాపలా దుఃఖిస్తున్న ఉదయను చూస్తుంటే లత కళ్ళు కూడా తడిసిపోతున్నాయి ఆర్ద్రంగా అనునయంగా ఆమె తల మీద చెయ్యి వేసి సవరిస్తోంది

చ! ఏం జీవితాలు! శతాబ్దాలు గడుస్తున్నా ఆడవాళ్ళ జీవితాల్లో ఈ నికృష్టత పోవటం లేదు అనిపిస్తోంది

జయరాం రాక చూసి లోపలికి తప్పుకుంది లత

రండి లేచి నిలబడుతూ అన్నది ఉదయ అతను లోపలికొచ్చి కూర్చున్నాడు

ఏం తీసుకుంటారు? కాఫీ టీ దూరంగా నిలబడి క్యాజువల్‌గా అడుగుతున్న ఉదయను తపనగా చూశాడు జయరాం

పెళ్ళయిన కొత్తలో ఆషాఢ మాసంలో తన రాకకు వసంత కోకిలలా స్వాగతం చెప్పిన ముగ్ధప్రణయిని ఉదయ గుర్తొచ్చిందతనికి

ఇప్పుడు ఇన్నాళ్ళ తరవాత కూడా ఎంత మెకానికల్‌గా ట్రీట్ చేస్తోంది!

ఉదయా! అన్నాడతను ఆర్తిగా

చెప్పండి శిలలా నిలబడిందామె ఏ స్పందనా లేనట్లు ఆమె కళ్ళలో కాపురముంటున్న కన్నీళ్ళు కూడా స్తంభించి పోయాయి

బ్లూ అండ్ వైట్ డ్రస్‌లో తెల్లగా ముద్దుగా ఉన్న బాబు ద్వారంలో నుంచి సుడిగాలిలా దూసుకొచ్చి బాక్స్ పక్కన పడేసి ఉదయ మెడ చుట్టూ చేతులేసి మమ్మీ నాకు ఫస్ట్ రాంక్ వచ్చింది! అన్నాడామెను ఊపుతూ

కంగ్రాచ్యులేషన్స్ వెలిగిపోతున్న ముఖంతో అన్నది ఉదయ

థాంక్స్ అన్నాడు బాబు

బాబేం చదువుతున్నాడు? కుతూహలంగా అడిగాడు జయరాం

ఫోర్త్ క్లాస్

అప్పుడు చూశాడు బాబు ఆ గదిలో ఉన్న మూడో వ్యక్తిని

ఎవరు మమ్మీ? అన్నాడు ప్రశ్నార్థకంగా

ఆయన జయరాం గారని మా ఆఫీసరు అన్నది ఉదయ

చిరునవ్వు పరుచుకోబోతున్న జయరాం పెదవులు సమాధానంతో చటుక్కున ముడుచుకున్నాయి కొరడా దెబ్బ తిన్నవాడిలా చూస్తూ ఉదయా అన్నాడు కష్టంగా

బాబూ లోపలి కెళ్ళి స్నానం చేసి ఆంటీ టిఫిన్ పెడుతుంది తిను అన్నది ఉదయ

బాబు లోపలి కెళ్ళాక ఇహ ఆపుకోలేకపోయాడు జయరాం

ఉదయా నన్ను క్షమించవా? ఇలా అడిగే అర్హత నాకు లేదు నిజమే అయినా అడుగుతున్నాను ఎందుకంటే నేనుట్టి స్వార్థపరుణ్ణి గనక దయచేసి గతాన్ని మర్చిపో

మర్చిపోయి? అన్నది ఉదయ

నాతో వచ్చెయ్యండి

ఎక్కడికి?

మనింటికి?

తడబడుతున్నాడతను ఆమె సూటి ప్రశ్నలకి

ఎక్కడుంది మనిల్లు?

నేను తీసుకుంటాను

కాంతి? ఒక ఒరలో రెండు కత్తులిమడవు

ఈసారి ఆమెనొదిలేస్తారా?

ఉదయా

ప్రశ్నకు ఎలుపు సమాదానం లేదు

కాంతికి నేను లేకపోయినా పర్లేదు

అలా అన్నదా ఆమె?

ఆమె ప్రవర్తన అలాగే ఉంటుంది

ఆ ప్రవర్తన మీకు నచ్చుటం లేదా?

ఔను

అందుకని ఆమెను ఒదిలేస్తారా?

అప్పుడర్థమైంది జయరాంకు ఉదయ తననెక్కడికి లాక్కెడుతోందో మౌనంగా ఊరుకున్నాడు

మీకు ఎల్లలా? అన్నదామె

ఒకపాప తడబాటుగా అన్నాడతను

ఆమె నిర్లిప్తంగా నవ్వుకుంది అతను ఒక బాబు పాప అనలేదు

ఆ నవ్వు చూశాక తను చేసిన పొరపాటు అర్థమయిందతనికి ఉదయను చూస్తుంటే పూర్వమంత చనువుగా కనిపించటంలేదు ఆమె ప్రవర్తన శాసిస్తున్నట్లుగా అంత దూరాన నిలబెడుతోంది

నెర్వస్‌గా ఉంది జయరాంకు ఆమె వ్యక్తిత్వం ముందు తను మరుగుజ్జులా ఎలా తెలా పోతున్నట్లుంది ఆమెకెలా నచ్చచెప్పాలో తెలీటంలేదు ఆమెను ఒదులుకోవాలని లేదు

తనకు ఉదయ కావాలి తిరిగి ఆమెతో అలనాటి ప్రశాంతమైన జీవితం కావాలి కాంతితో గడిపిన కృత్రిమ జీవితం వెగటుగా అనిపిస్తోంది ఉదయ అనురాగం కావాలి

ఈ భ్రమ జయరాంను వదలటంలేదు

కాంతి నొదిలేస్తానంటే ఉదయ ఒప్పుకోదు కాంతితో కలసుండటానికసలే ఒప్పుకోదు

ఎలా?

అదికాదు ఉదయా నేను చెప్పేది పూర్తిగా విను కాంతికి నాకూ పడటంలేదు ఆమెకు నేనంటే ఇష్టంలేదు పాపకోసం బలవంతాన కలిసుంటున్నాం అంతే ఇది కూడా నావేపు నుంచే ఎక్కువ అన్నాడు జయరాం


ఆ రోజు బాబు కోసం బలవంతాన కూడా మనం కలిసుండలేక పోయాం! కాంతి నయం కదూ నాకన్నా? ఇన్నేళ్ళ తరువాత ఆమెలో కూడా మీకు లోపాలు కనుపిస్తున్నాయి

ఆ రోజు ఆమెకోసం చేసిన ప్రయత్నాల్లో నేను మీకు అడ్డుగా అసహనంగా కనిపించాను

ఈ రోజు నా కోసం చేస్తున్న ప్రయత్నాల్లో మీకు ఆమె అడ్డుగా ఒదిలించుకోవాలన్నట్లుగా అనిపిస్తోంది!

మీ మనసుకు నిలకడ ఎక్కడుందండీ?

# ఈ వేమన పద్యాలు




**వడ్డికిచ్చువాని వాకిట బడుదురు**
**బడ్డు చిక్కి వెనుక బాదపడును**
**దుడ్డు కాసె గాని దొడ్డ యీవియ్యరు**
**విశ్వదాభిరామ వినుర వేమ**

ఆనాడు వేదమంత్రాల మధ్య అగ్నిసాక్షిగా నా మెడలో ముడివేసిన మాంగల్యబంధం శారీరకంగా మానసికంగా మన మధ్య ఏర్పడ్డ అనుబంధం అనురాగం కన్నప్రేమ ఇవేవీ మిమ్మల్ని ఆపలేకపోయాయి

ఒక ఆడదాని కోసం చేసే ప్రయత్నాల్లో ఇవన్నీ మీకు తృణప్రాయంగా అనిపించాయి

కనీసపు మానవత్వంతో నయినా ఒక్క క్షణం మా గురించి ఆలోచించలేక పోయారు

ఇప్పుడా జీవితాన్ని పాత జీవితంతో పోల్చుకుని అదే బెటర్‌గా కనిపించటంతో నన్ను ఆహ్వానిస్తున్నారు

## మలుపు

రేపు వీటన్నిటినీ అదిగమించగల ఇంకో ఉదృతం ఎదురయితే మళ్ళీ చరిత్ర పునరావృతమవదా?

మీరు గెంటేస్తే ఒంటరిగా పసిబిడ్డతో దిక్కుతెలియక కార్చిచ్చు నడుమ కూనలతో నిలబడ్డ లేడిలా విలవిస్తుంటే ఒక దేవత

స్నేహబంధంతో నన్ను ఆదుకొంది ఆమె చలవతో నేనీ ప్రపంచంలో ధైర్యంగా నిలబడగలిగాను

ఆమె కూడా లేకుంటే నా గతి ఎమయ్యేది? బంధువులంతా అతనికేం మగవాడు అంటూ మిమ్మల్నే సపోర్ట్ చేసి నువ్వే సర్దుకు పోవాలి అని

సారీ మీ మీద నాకు నమ్మకంలేదు ఇంకెప్పుడూ నాతో ఇలా చనువుగా ప్రవర్తించాలని చూడకండి మీ ఉదయ మీరు తనంటే ఇష్టంలేదు అని చెప్పిన మరుక్షణమే చచ్చిపోయింది నేను మీకేం కాను బాబు నా కొడుకు ఖచ్చితంగా అన్నది ఉదయ

నీ నిర్ణయం

ఎప్పటికీ మారదు

ఆమె వంక మూడునిలా చూసి నిస్తేజంగా బయటకు నడిచాడు జయరాం

అతను వెళ్ళిపోగానే ఆమెలో బింకం కూడా సడలిపోయింది

నాకు గడ్డి పెడతారే తప్ప ధైర్యం చెప్పి వెన్ను తట్టి నిలబెడతారా?

ఇదంతా మీకు తెలియదా?

ఆమె ప్రశ్నలు సహస్రాశ్రు మహా వాహానులుగా మారి అతన్ని ఊపేస్తున్నాయి ఆ వరదలో ఎక్కడికో శరవేగంతో కొట్టుకు పోతున్నట్టుందతనికి

ఉదయా అంటూ ఎదో చెప్పబోయాడు జయరాం కానీ ఆమె చెప్పనివ్వలేదు

లతా! నేను తప్పు చేశానా? అన్నది ఉదయ బేలగా అంతవరకూ ఘనీభవించి వున్న ఆమె కన్నీళ్ళు లత స్పర్శతో వేడి సోకినట్టుయి వరదలా కురుస్తున్నాయి

అనునయంగా ఉదయను దగరకు తీసుకుంటూ

నువ్వు తప్పుచెయ్యలేదు మంచి నిర్ణయమే తీసుకున్నావు జయరాంలాంటి వాళ్ళకి మాత్రం శిక్ష పడి తీరాలి

కానీ నువ్విలా బేలగా దిగులుపడటం మానివేయాలింక నీ బలహీనతను రూపుమాపెయ్యి ఈ ప్రపంచమంతా జయరాంతో నే నిండిపోలేదు ఇంకా ఎన్నో సుందరమైన అనుభూతులున్నాయి

మట్టిలో ఆడుకుంటున్న పసిపాపలను చూడు వాళ్ళ బుగ్గల కంటుకున్న మట్టిని చూడు

తెల్లగా స్నిగ్ధంగా విరిసిన తెల్లని మల్లెలను చూడు వాటిని నగపూలుగా దరించిన దేవీమూర్తి చిరునవ్వులో ని చల్లదనాన్ని చూడు

ఉషోదయంలో విచ్చుకొనే పూబాలల సౌకుమార్యాన్ని చూడు నీ ముందు ఇంకా ఎంత ప్రపంచముందో చూడు

నీ బాబును చూడు వాడి బవిష్యత్తును చూడు

లత స్వరం ఆమె మాటలు ఉదయకు ధైర్యాన్ని స్ఫూర్తిని ఇస్తూ ఆమెలోని అధైర్యాన్ని రూపుమాపుతున్నాయి

పులుగడిగిన ముత్యంలా ఉన్నదిప్పుడు ఉదయ

మమ్మీ హోం వర్క్ చేయించవూ?! అంటూ వచ్చిన బాబును ఆప్యాయంగా దగ్గరకు తీసుకుందామె ప్రశాంతమైన మనసుతో

(అయిపోయింది)